# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 10 జూన్ 2025

సంపుటి: 15, సంచిక: 65, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఐఈడి బాంబు పేలి అడిషనల్ ఎస్‌పి మృతి

డీఎస్పీ, సీఐకి తీవ్ర గాయాలు



2లో..

## మంత్రివర్గ కూర్పుతో... సామాజిక న్యాయం జరిగింది: కానుగంటి



2లో..

## కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసైనా..

# గట్టెక్కడం లేదు

**ఫోన్ ట్యాపింగ్‌తో భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితి**

పథకం మేరకే లొంగి పోయారని ఆరోపణలు

ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు

ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయట పెట్టాలి

జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు

ప్రభాకర్ రావుకు అమెరికాలో కేసీఆర్ కుటుంబం కౌన్సిలింగ్

కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

హైదరాబాద్ జూన్ 9(నిఘా న్యూస్)

మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురు పోసుకున్నాడని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురు పోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి ..మిగతా 2లో



**ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారన్నది రాబట్టాలి**



## టెక్నాలజీ ఫ్యాషన్ కాదు గేమ్ ఛేంజర్

అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు

రెండు నెల్లోల వాట్సాప్ ద్వారా అన్ని సేవలు

స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు

అమరావతి జూన్ 9 (నిఘా న్యూస్)

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండిరగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని ..మిగతా 2లో



## ఢిల్లీలో ముఖ్యమంత్రి.. కొత్త మంత్రుల శాఖలపై చర్చలు

శాఖల కేటాయింపుపై మల్లగుల్లాలు

అధిష్ఠానంతో సీఎం సంప్రదింపులు

హైదరాబాద్ జూన్ 9(నిఘా న్యూస్)

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల ..మిగతా 2లో



## అరాచకానికి కేరాఫ్‌గా బాబు పాలన

జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం

చర్చలో వక్తల అభిప్రాయాలకు యాంకర్‌కు సంబంధం లేదు

వైకాపా అధినేత జగన్ విమర్శలు

అమరావతి జూన్ 9 (నిఘా న్యూస్)

ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని ..మిగతా 2లో

## కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికి బట్టకట్టింది

గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది

సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి



సూర్యాపేట జూన్ 9 (నిఘా న్యూస్)

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

**బస్ పాస్ ధరలు పెంచిన ఆర్టీసీ** 2


## తెలంగాణకు కాళేశ్వరమే లైఫ్‌లైన్

కేబినెట్ ఆమోదంతోనే నిర్మాణం

సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు

కమిషన్ ముందు హరీష్ రావు వాంజ్మూలం

ఆధారాలు కూడా సమర్పించానని వెల్లడి



హైదరాబాద్ జూన్ 9 (నిఘా న్యూస్)

మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ..మిగతా 2లో

## సీఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్



రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం

బీజేపీ ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్ జూన్ 9(నిఘా న్యూస్)

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ..మిగతా 2లో



## బెట్టింగ్ యాప్‌కు యువకుడి బలి

సిరిసిల్ల జిల్లాలో తుమ్మల వంశీ ఆత్మహత్య

సిరిసిల్లజూన్ 9(నిఘా న్యూస్)

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల మరణాలు ఆగడం లేదు. బెట్టింగ్ యాప్‌లపై నిషేధమున్నా ఫోన్‌లో రోజుకో 4 కొత్త బెట్టింగ్ యాప్స్ పుట్టుకురావడంతో యువకులతో పాటు ఉద్యోగులు వాటి బారినపడుతున్నారు. అదేపనిగా బెట్టింగ్ పెడుతూ ఉన్నదంతా పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆస్తులు తాకట్టుపెట్టి, లోన్ యాప్‌లలో అధిక ..మిగతా 2లో

## సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

నేడు బోధన్ బంద్‌కు పిలుపు

బోధన్ జూన్ 9(నిఘా న్యూస్)

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీప్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్‌కు బయలుదేరారు. సీనియర్లను ..మిగతా 2లో



## నాటేందుకు 40 లక్షల తాటి మొక్కలు సిద్ధం

గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

గౌడల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో మంత్రి పొన్నం

హాజరైన మంత్రులు భట్టి తదితరులు

ఖమ్మం జూన్ 9(నిఘా న్యూస్)

గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి ..మిగతా 2లో



# కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసైనా గట్టెక్కడం లేదు

**మొదటి పేజీ తరువాయి...**

బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు. ఆడియోలు ఎవరికి పంపారు ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు,నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనుడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు



ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు. ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని, 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకన్నైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడిరచిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే, ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## టెక్నాలజీ ఫ్యాషన్ కాదు..గేమ్ ఛేంజర్

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడిరచారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధమైనట్లు చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డ్కెరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## సీఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు- పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

## మంత్రివర్గ కూర్పుతో...
## సామాజిక న్యాయం జరిగింది: కానుగంటి

హైదరాబాద్ జూన్ 8 (నిఘా న్యూస్)

తెలంగాణలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణతో రాహుల్ గాంధీ కలలు గన్న సామాజిక న్యాయం జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ నేత, కెసిఆర్ పై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన కానుగంటి రాజు సంతోషం వ్యక్తపరిచారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఎదురు చూస్తున్న సామాజిక వర్గాలకు అధిష్టానం నిర్ణయంతో కాంగ్రెస్ పై భరోసా కలిగిందని ఆయన పేర్కొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా గత మూడు దశాబ్దాలుగా తాను చేస్తున్న పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతుందని కానుగంటి రాజు ఆశాభావం వ్యక్తపరిచారు.

## నాటేందుకు 40 లక్షల
# తాటి మొక్కలు సిద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మీ నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలని అన్నారు. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టుకకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ, ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని కుల వృత్తులు అంతరించి పోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.

## బెట్టింగ్ యాప్‌కు యువకుడి బలి

**మొదటి పేజీ తరువాయి...**

వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. అప్పులు, లోన్లు ఇచ్చినోళ్ల వేధింపులు భరించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుని కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు. తాజాగా మరో యువకుడు బెట్టింగ్ యాప్ భూతానికి బలయ్యాడు. అత్యాశకు బెట్టింగ్ యాపుల్లో పందెలు పెట్టి నష్టాలు రావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది. మృతుడి బంధువుల వివరాల ప్రకారం తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామానికి చెందిన తుమ్మల వంశీ (25) కరీంనగర్‌లో వీల్ అలైన్మెంట్ మెకానిక్ వర్క్ చేస్తుంటాడు. ఈ క్రమంలో బెట్టింగ్ మోజులో పడిన వంశీ రూ.10 లక్షల వరకు అప్పులు చేసి బెట్టింగ్ పెట్టాడు. బెట్టింగ్‌లో లాస్ రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళనకు గురయ్యాడు. ఇక చేసేదేమి లేకపోవడంతో సోమవారం పొలం దగ్గర చెట్టుకు ఉరివేసుకొని వంశీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చేతికి అందొచ్చిన కొడుకు బెట్టింగ్ భూతానికి బలికావడంతో మృతుడి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికి బట్టకట్టింది

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు .182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

## ఐఈడి బాంబు పేలి
# అడిషనల్ ఎస్పి మృతి
### డిఎస్పి, సిఐకి తీవ్ర గాయాలు

చింతూరు జూన్ 9 (నిఘా న్యూస్)

ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో ఐ ఈ డి బాంబు పేలి సోమవారం ఒక అడిషనల్ ఎస్ పి ఆకాశరావ్ మృతి చెందాడు. వివరాలు లోకి వెళితే సుకుమా జిల్లా కుంట తహసీల్ కేంద్రానికి కేవలం 3 కిలోమీటర్ ల దూరం లో వున్న చిక్కవారి గూడెం గ్రామం పక్కన గుట్ట పై ఒక శ్రీహరి అనే కాంట్రాక్టర్ కు చెందిన పోక్లైన్ ను ఆదివారం రాత్రి మావోయిస్టులు దగ్ధం చేశారు. పోతూ పోతూ పోలీసులను అంతం చేయడానికి ఒక ఐఈడి అమర్చారు.ఈ విషయం తెలుసు కున్న కుంట అడిషనల్ ఎస్ పి ఆకాశరావు ,డి.యస్ పి భాను ప్రతాప్ సింగ్, సిఐ సోనల్ గోయల్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలిస్తుండగా అడిషనల్ ఎస్ పి ఆకాశరావ్ పొరపాటుగా కాళ్ళు ఐఈడి పై వేశారు. ఒక్కసారిగా బాంబు పేలడంతో రెండు కాళ్ళు నుజ్జు ఐయి పోయాయి. దాంతో స్పాట్ లోనే ప్రాణాలు పోయాయి. మావోయిస్టులు ఎనిమిది రౌండ్ల కాల్పులు జరిపినట్టు సమాచారం. అనంతరం మృత దేహాన్ని కుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డి యస్ పి. భాను ప్రతాప్ సింగ్ , సి ఐ సోనల్ గోయల్ కి గాయలైనాయి. వారిని తొలుత కుంట ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రాథమిక చికిత్స లు నిర్వహించి రాజధాని రాయ్‌పూర్‌కు తరలించారు.ఈ సంఘటన అనంతరం సంఘటన స్థలంలో బాంబు ప్రూఫ్ యంత్రంతో ఆ ప్రాంతమంతా తనిఖీ చేసిన జాడ తెలియలేదు. విస్తృతంగా కుంబింగ్ నిర్వహిస్తున్నారు. మావోయిస్టు చర్యలను నిరసిస్తూ కుంటలో సోమవారం స్వచ్ఛందంగా వ్యాపారులు బంద్ పాటించారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి
## కొత్త మంత్రుల శాఖలపై చర్చలు

**మొదటి పేజీ తరువాయి...**

శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపులపైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హెూంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది.

## అరాచకానికి
# కేరాఫ్‌గా బాబు పాలన

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని పేర్కొన్నారు.రాజధాని అమరావతిలోని మహిళలను కించపరిచిన నేపథ్యంలో సాక్షి ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస రావు అరెస్ట్ చేయడంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారని తెలిపారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడ్కెన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారని మండిపడ్డారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం అని వైఎస్ జగన్ సందేహం వ్యక్తం చేశారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారని గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా అవి ఇప్పటికీ కొనసాగడం లేదా అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డ్కెవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్నారు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్ష సాధిస్తున్నారని చెప్పుకొచ్చారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే అందులో ఏడాది గడిచి పోయిందన్నారు. మిగిలిన నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండంటూ సీఎం చంద్రబాబుకు హితవు పలికారు.

## సుదర్శన్ రెడ్డి
## అనుచరుల రాజీనామా

**మొదటి పేజీ తరువాయి...**

కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

## బస్ పాస్ ధరలు పెంచిన ఆర్టీసీ

హైదరాబాద్ జూన్ 9 (నిఘా న్యూస్)

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతో పాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## తెలంగాణకు
## కాళేశ్వరమే లైఫ్ లైన్

**మొదటి పేజీ తరువాయి...**

సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్ హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చ్కెర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు. మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు.సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి, తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషన్ ఏర్పాటు కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి గతంలో పనులు చేశారని, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు.



కాళేశ్వరం కమీషన్ విచారణ అనంతరం బిఆర్కే భవన్ మీడియా పాయింట్ వద్ద సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుతో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఇతర బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు.
– ఉప్పల్, జూన్ 9 (నిఘా న్యూస్):

## మజ్జిగ పంపిణీకి 30వేల విరాళం

**సిరిమాను ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి**

**జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్**



**శ్రీకాకుళం జూన్ 9 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండాలని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని పాత శ్రీకాకుళంలో మంగళవారం నిర్వహించనున్న సిరిమాను ఉత్సవానికి డా. శ్రీధర్ వేసవి తీవ్రత దృష్ట్యా మజ్జిగ పంపిణీకి రూ.30వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండాలని, దైనందిన జీవితంలో దైవ కార్యక్రమాలను కూడా భాగం చేసుకోవాలని సూచించారు. సామరస్యపూర్వక వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కలసికట్టుగా సిరిమానోత్సవాన్ని నిర్వహించుకోవాలని కోరారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**మేడ్చల్, జూన్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ ఇండస్ట్రీస్ లో శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఈనెల 5 న రాత్రి 8 గంటల సమయంలో డయల్ 100 ద్వారా శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ వద్ద గుర్తుతెలియని మృతదేహం పడినట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా 55 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి మరణించి ఉన్నట్టు గుర్తించారు. బూడిద రంగు చొక్కా, స్కై బ్లూ షార్ట్ ధరించి ఉన్నాడని ఎస్సై అశోక్ తెలిపారు. మృతుడు ఆరోగ్య సమస్యలు, ఇతర సమస్యల వల్ల చనిపోయి ఉంటాడని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రస్తుతం మృతదేహం గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. ఈ మృతుని ఆచూకీ తెలిసినవారు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**మేడ్చల్, జూన్ 9 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 11కెవి రెడ్డి నగర్ ఫీడర్, 11కెవి గోద్రెజ్ ఫీడర్, 33/11 కె.వి కండ్లకోయ ఎస్ఎస్ నుండి 11 కెవి కండ్లకోయ ఫీడర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏ ఈ విజయకుమార్ తెలిపారు. దీనివల్ల ఉదయం 11గంటల నుండి 5గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. గుండ్ల పోచంపల్లి పరిధిలోని గోద్రెజ్ ఇండస్ట్రీస్, కె.వి రెడ్డి నగర్, మై పి విలాస్, అంతం విలాస్, కండ్లకోయ, కండ్లకోయ గ్రామము, రైల్వే ట్రాక్ రోడ్డు, సుతారిగూడలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కే విజయ్ కుమార్ తెలిపారు.

## మైనారిటీలకు మంత్రివర్గంలో మొండిచేయి

**తెలంగాణ జాగృతి షాద్ నగర్ మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా**



**షాద్‌నగర్, జూన్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో ఈసారి కూడా ముస్లిం మైనారిటీ వర్గానికి నిరాశే మిగిలింది. మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా చోటు దక్కక పోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారు. మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని, సామాజిక సమీకరణాలలో భాగంగా ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వక పోవడంపై తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వంలో మైనారిటీలకు పెద్దపీట వేసిందని మైనార్టీ నాయకునికి మొదటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిని చేసి రెండవ ప్రభుత్వంలో హోంమంత్రిని చేసి మైనార్టీ నాయకులకు ఎమ్మెల్సీ, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ ల పదవులను అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలోని రాష్ట్రస్థాయి పదవులను కూడా మైనార్టీ నాయకులకు ఇవ్వడంలో ఇచ్చిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మైనార్టీ ఓట్లను దోచుకొని మాకు మంత్రివర్గంలో చోటు కల్పించక పోవడం సిగ్గుచేటని ఆయన తెలిపారు.

# అంబర్‌పేటలో అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలు

**● ఏడవ తరగతి వరకు అనుమతి 10 వరకు తరగతులు ● ఒక అనుమతితో రెండు మూడు బ్రాంచీల ఏర్పాటు**

**అంబర్‌పేట, జూన్ 9 (నిఘా న్యూస్):** అంబర్ పేట మండల పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు అసలే అనుమతి ఉండడం లేదు. మరికొన్నింటికి ఏడవ తరగతి వరకు అనుమతి ఉండి యజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా 10వ తరగతి వరకు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ విషయం తెలియక తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ విధంగా అనుమతి లేని పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఆయా యాజమాన్యాలు ఇచ్చే టీసీలు సైతం చెల్లక పోవడంతో వారి భవిష్యత్తు అంధాకారంగా మారుతుంది. అనుమతి లేని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతికి వస్తే వారు పరీక్ష ఫీజు చెల్లించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోని సదరు యజమాన్యాలు అనుమతి ఉన్న పాఠశాలల ద్వారా విద్యార్థుల ఫీజులు చెల్లిస్తూ వారు పదవ తరగతి పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాల్సి దుస్థితి ఏర్పడింది.

ఇదిలాఉండగా అనుమతి లేని పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఆయా యజమాన్యాలు ఇచ్చే టీసీలతో వారు పై చదువులకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అనుమతి లేని పాఠశాలలపై తాము ఫిర్యాదు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు తమకు ప్రభుత్వం ఇచ్చిన పర్మిషన్ ను ఆయా పాఠశాలల వద్ద పెద్ద అక్షరాలలో డిస్ ప్లే చేయాల్సి ఉంది. కానీ అంబర్ పేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలలకు ఈ నిబంధనలేవీ వర్తించడం లేదని వారు అంటున్నారు. ఫైర్ సేఫ్టీ, సానిటేషన్, ఫిట్నెస్, విశాలమైన గదులు, విద్యార్థులు ఆడుకోవడానికి వీలుగా క్రీడా మైదానాలు ఇక్కడ మచ్చుకు కనిపించడం లేదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా అంబర్ పేట డివిజన్ లని బాపూనగర్ లో ఏర్పాటు చేసిన యూనిసన్ పాఠశాలకు 7వ తరగతి వరకు అనుమతి ఉండి, యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా పదవ తరగతి వరకు కొనసాగిస్తున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ ఏడాది ఇదే యూనిసన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం అనుమతి లేకుండా అహ్మద్ నగర్ లో మరో బ్రాంచ్ ను తెరుస్తోందని వారు పేర్కొన్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని గోల్నాక, శాంతినగర్, సాయిబాబా టెంపుల్ లైన్, తులసీరామ్ నగర్ తిలక్ నగర్, న్యూ నల్లకుంట, బాయమ్మ గల్లి, పటేల్ నగర్, ప్రేమ్ నగర్, న్యూ మల్లికార్జున్ నగర్, ఆర్ నగర్, రెడ్ బిల్డింగ్, బురుజు గల్లి, కుమ్మరి బస్తి తదితర ప్రాంతాల్లో కొన్ని ప్రైవేటు పాఠశాలలు అనుమతులు లేకుండానే యదేచ్ఛగా కొనసాగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, పాఠశాలలను సీజ్ చేయాలని వారు కోరుతున్నారు.




## నోటి క్యాన్సర్ పై అవగాహన అవసరం

**క్యాన్సర్ డాక్టర్ మేఘన**



**హైదరాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** క్యాన్సర్ అనేది అదనపు కణాల పెరుగుదల, పెరిగిన కణాలు తదితర అవయవాలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని క్యాన్సర్ డాక్టర్ మేకల మేఘన వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తనతోపాటు వివిధ రంగాల వైద్య నిపుణులు అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. గతంలో క్యాన్సర్ వ్యాధి అనేది వయసు పైబడిన వారిలో సంక్రమించేదని, ప్రస్తుతం వయసుకు తేడా లేకుండా అందరికి సంక్రమిస్తుందని పేర్కొన్నారు. మగవారిలో నోటి క్యాన్సర్ వ్యాధి రావడానికి కారణాలు తెలిపారు. గుట్కా, పొగాకు, పాన్ మసాలా నమలడం మూలాన, ధూమపానం చేయడం వలన నోటి క్యాన్సర్ సంక్రమిస్తుందని వివరించారు. మద్యపానం సేవించడం ఒక కారణం అన్నారు. లక్షణాలు నోటిలో, గొంతులో పుండు, నోటిలో ఎర్రది లేదా తెల్లటి మచ్చ, నిరంతరం గొంతు నొప్పి, తిన్నది నమలడానికి ఇబ్బందులు ఏర్పడడం తదితర లక్షణాలు తెలిపారు. లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించాలని కోరారు. సంబంధిత డాక్టర్లు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, చికిత్సను అనుసరించి వ్యాధి స్థాయిని బట్టి శస్త్ర చికిత్సలో భాగంగా రేడియేషన్ థెరపీ లేదా కీమోథెరపి ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నాణ్యమైన వైద్య సేవలు అందించి క్యాన్సర్ వ్యాధిని నయం చేయడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే క్యాన్సర్ వ్యాధి ముదిరిన వారికి జీవన ప్రమాణం పెంచడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కుటుంబ సభ్యులు, ప్రజలు మనోధైర్యం కల్పించాలని కోరారు. నగరంలోని ఎం.ఎన్.జె ఆసుపత్రిని పైన సూచించిన లక్షణాలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండాలని ఆకాంక్షించారు.



అంబర్‌పేట డివిజన్‌కు సంబంధించిన మంచినీరు, డ్రైనేజీ సమస్యలపై డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సోమవారం నారాయణ గూడ డివిజన్ జలమండలి జిఎం రామకృష్ణ కు వినతి పత్రాన్ని సమర్పించారు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కృషితో అంబర్ పేట డివిజన్‌కు జలమండలి పనులకు సంబంధించి 80లక్షల విలువైన పనులు మంజూరు అయినప్పటికీ, ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో జిఎం స్పందించి త్వరితగతిన మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, అలాగే డివిజన్ లో అనేక చోట్ల మ్యాన్ హోల్స్ కుంగిపోవడం జరిగిందని, వీలైనంత త్వరగా నూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయవలసిందిగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈ ప్రదీప్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్‌పేట డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ కిరణ్ గౌడ్, సంతోష్ చారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.
– అంబర్‌పేట, జూన్ 9(నిఘా న్యూస్):

## ముదిరాజులకు మాటిచ్చి నిల బెట్టుకున్న రేవంత్

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన షాద్ నగర్ ముదిరాజ్ సంఘం**




షాద్‌నగర్, జూన్ 9(నిఘా న్యూస్): షాద్ నగర్ చౌరస్తాలో ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే శంకర్ కు ముదిరాజుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజుకు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు షాద్ నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు అందెపైలయ్య, అంచె రాములు, సంఘం సలహాదారులు కొంకల చెన్నయ్య, చెట్ల జంగయ్య సంఘం కోశాధికారి కొండే యాదయ్య, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్, జాయింట్ సెక్రటరీ గడ్డమీద రమేష్, ఫరూఖ్ నగర్ మండల్ అధ్యక్షులు కుడుముల బాలరాజ్, కేశంపేట మండల్ ఇన్చార్జ్ తీగల గోపాల్, షాద్ నగర్ మహిళా అధ్యక్షురాలు అనసూయ పరూక్ నగర్ మండల్ యువత అధ్యక్షులు బుడ్డా నర్సింలు, నాయకులు తంగడపల్లి శంకర్ మేకల వెంకటేష్ పిట్టల అంజయ్య, మన్నే రవి, గుగ్గిల రవి, చల్ల భరత్, మంగ మధు, గుడాల గిరిబాబు, మంకాల శ్రీశైలం, మొగిలిగిద్ద భరత్, నీరటి వాసు, రాజ మౌని రాజు ఎలికట్ట రాము రాయికల్ సంద నర్సింహులు, జగదీశ్వర్ మంగ కిరణ్ తేజ్ కార్తీక్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగి ఉన్నారు కాబట్టి స్థానిక సంస్థ ఎలక్షన్లలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చారు.

## క్షయ వ్యాధికి మెరుగైన చికిత్స

**జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి**

**డా.రవీందర్ యాదవ్**



**వికారాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో కోట్పల్లి మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ మేఘన ఆధ్వర్యంలో టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ హాజరై ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి, తదితర వ్యాధులు ఉన్నవారికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఫలితాలను బట్టి మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ మహమ్మద్ అలీ, ఆరోగ్య బోధకులు రేణు కుమార్, ఎం ఎల్ హెచ్ పి శివాని, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూ రాంనగర్‌లో రోడ్డు పనులు పరిశీలించిన బన్నాల

**చిలుకానగర్, జూన్ 9 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత సోమవారం న్యూ రాంనగర్ కాలనీలో సుమారు 12 లక్షల వ్యయంతో నిర్వహిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి. ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ కాంట్రాక్టర్ సి సి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత తప్పక పాటించే విధంగా అధికారులు అనునిత్యం పర్యవేక్షించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరతగతిన రోడ్డు నిర్మాణం పనులు చేపట్టే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది. చిల్కానగర్ డివిజన్ కు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిధుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు సమకూర్చే విషయంలో చిల్కానగర్ డివిజన్ కు పెద్ద పీట వేస్తున్నందుకు వారికి కార్పొరేటర్ గీత కృతజ్ఞతలు తెలిపారు. సిసి రోడ్డు వేయిస్తానని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ కి న్యూరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిలుక నగర్ డివిజన్ ను నెంబర్ వన్ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీ.ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, న్యూ రాంనగర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి నవీన్, సిద్దయ్య ప్రభాకర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈవి యూనిట్‌ను విస్తరిస్తున్న క్వాంటం ఎనర్జీ




**హైదరాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** ఈవి ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌కు చెందిన ఈవీ స్టార్టప్ క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ 2 లక్షల యూనిట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో మహేశ్వరంలో తన అత్యాధునిక తయారీ సదుపాయాన్ని విస్తరిస్తున్నట్లు క్వాంటం ఎనర్జీ ఎండీ చక్రవర్తి చుక్కపల్లి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో విస్తృత ఉపాధి అవకాశాలను కలిగిస్తూ పరిశ్రమల కోసం తెలంగాణ విజన్‌కు మద్దతిస్తుందని తెలిపారు.

# డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

**● వెంకట్ రెడ్డి నగర్‌లో 90 లక్షలతో సీసీ రోడ్డు పనులు**

**● హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన**




**హబ్సిగూడ, జూన్ 9 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్ లోని వెంకటరెడ్డి నగర్‌లో సుమారు 90లక్షల రూపాయలతో జరుగుతున్న సిసి రోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధిలో భాగంగా రోడ్డు నిర్మాణాల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. అనంతరం వెంకట్ రెడ్డి నగర్ వీధినెంబర్–11లోని డ్రైనేజీ సమస్య తెలుసుకొని త్వరలోనే డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. వెంకట్ రెడ్డి నగర్ వీధి నెంబర్–14లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు జిహెచ్ఎంసి డి.ఈ. నాగమణి, ఏ.ఈ. సాయికిరణ్, వెంకట్ రెడ్డి నగర్ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, పారుపల్లి హనుమంతరావు ,పిసరి శంకర్, ఆవుల సుధాకర్ ఎండపల్లి సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

**డాక్టర్ బుస్రా ఫాతిమా**




**కొడంగల్, జూన్ 9 (నిఘా న్యూస్):** కొడంగల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం నిర్వహించి మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అంగడి రైచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బూస్రా ఫాతిమా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రక్తపోటు మోతాదును తెలుసుకోవడం జరిగిందన్నారు. అవసరమైన వారికి అవసరం మేరకు మాత్రలు ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యంను అనుసరించి వివరంగా అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, డాక్టర్ అమృత, డాక్టర్ మహేందర్, ఆరోగ్య సహాయకులు మధుసూదన్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**మేడిపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్డి క్రికెట్ లీగ్ 2025 పోటీలు విజయవంతంగా ముగిసింది. ఈ క్రికెట్ ఉత్సవంలో నాలుగు జట్లు పాల్గొన్నాయి. టీమ్ ఆరెంజ్ కెప్టెన్ గా సురేష్ రెడ్డి, టీమ్ బ్లూ కెప్టెన్ గా విజయేందర్ రెడ్డి, టీమ్ గ్రీన్ కెప్టెన్ గా మనోహర్ రెడ్డి, టీమ్ యెల్లో కెప్టెన్‌గా మాధవ రెడ్డి బాధ్యతలు వ్యవహరించారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమ్ యెల్లో విజేతగా, టీమ్ బ్లూ రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు ట్రోఫీలను రెడ్డి ఐక్య వేదిక వ్యవస్థాపకుడు ఛల్ల చంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, రెడ్డి ఐక్య వేదిక అధ్యక్షుడు రాజిడి వెంకట్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

### టిడిపి చంద్రగిరి మహిళా అధ్యక్షురాలు సావిత్రి




**తిరుపతి, జూన్ 9(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో టిడిపి చంద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,స్టేట్ కార్యదర్శి సింగ్ సుధా,మహిళా విభాగం తరఫున సోమవారం అమరావతి మహిళలను కించపరిచిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని చంద్రగిరి సీఐకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి స్టేట్ కళావతి,పార్లమెంట్ కమిటీ బి.సి సాధికార సమితి కన్వీనర్ దేవి, పార్లమెంట్ కమిటీ కార్య నిర్వాహ కార్యదర్శి ముంతాజ్,మండల మహిళా అధ్యక్షురాలు చంద్రగిరి సునీత, తిరుపతి రూరల్ మహేశ్వరి, ఎర్రావారిపాలెం లక్ష్మీదేవి,రామచంద్రపురం గుణ సుందరి, నందీశ్వరి, సుగుణ, ఢిల్లీ కుమారి, కామేశ్వరి, అరుణ, సుకన్య, టిడిపి మహిళా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బస్ పాస్ ధరల పెంపు విద్యార్థులపై తీరని భారం



**అంబర్‌పేట, జూన్ 9(నిఘా న్యూస్):** టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం బస్ పాస్ ధరలను 20 శాతం పెంచడం పట్ల అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. సామాన్య ప్రయాణికులతో పాటు, స్టూడెంట్ పాస్ ధరలను ఆర్టీసీ పెంచడం దారుణం అన్నారు. ఆర్డినరీ పాస్ ధరను రూ.1,150 నుండి రూ.1,400 కు, మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ ధరను రూ.1300 నుండి రూ.1600కు, మెట్రో డీలక్స్ పాస్ ధరను రూ.1450 నుండి రూ 1800 కు ఆర్టీసీ యాజమాన్యం పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఈ ధరల పెరుగుదల కారణంగా సామాన్య ప్రజలపై, ముఖ్యంగా విద్యార్థులపై తీరని భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల జరిగే నష్టాన్ని భర్తీ చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ఈ భారాన్ని మోపుతోందని ఆయన మండిపడ్డారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆలయ గర్భగుడి ద్వారానికి పూజలు చేసిన కార్పొరేటర్



**ఉప్పల్, జూన్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ శాంతినగర్ లోని శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పనులు తుది దశకు చేరుకున్నాయి. ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం ఆలయ గర్భగుడి ద్వారానికి ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజిత రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో కన్నయ్య పంతులు, లింగంపల్లి రామకృష్ణ, బకారం లక్ష్మణ్, బోనగిరి దాస్, ఎడ్ల కృష్ణ, కోడికల్ల రఘు, ముక్క తిక్క ప్రకాష్, ఎడ్ల చెందర్, సల్ల ప్రభాకర్, తుమ్మల దేవి రెడ్డి, గొళ్ళకొండ రమేష్, అల్వాల భాస్కర్, అలుగుల అనీల్, జనగామ రామకృష్ణ, నోముల సురేష్, విజయ్ కుమార్ గుప్తా, కుశంగళ సతీష్, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జీత్తు రెడ్డి, రూతమ్మ, సుశీల ఇందిర, నాని చిన్ని, అనిత, విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డిపో నుంచి స్పెషల్ టూర్ ప్యాకేజీ

**శేరిలింగంపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** మియాపూర్‌తో పాటు పరిసర ప్రాంత భక్తులకు టీజీయస్ఆర్టీసీ మియాపూర్ డిపో1 శుభవార్త తెలిపింది. భక్తుల సౌకర్యార్థం ప్రతిశని, ఆదివారాలలో తెలంగాణలో ప్రసిద్ధ దేవాలయాలు స్వర్ణగిరి, యాదగిరిగుట్ట, జైనమందిర్, భద్రకాళిటెంపుల్,1000స్తంభాలగుడి, లక్నవరం, మల్లూరు లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్,బొగత వాటర్ ఫాల్స్ ,మేడారం,రామప్ప టెంపుల్స్ రెండు రోజులో దర్శనం చేసుకునే విధంగా సూపర్ లగ్జరీ బస్సుతో ప్రత్యేక టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మోహన్ రావు వెల్లడించారు. ఇట్టి సర్వీసులు మియాపూర్ నుంచి ఉదయం 5గం లకు బయలుదేరి తిరిగి దర్శనాల అనంతరం మరుసటి రోజు రాత్రి 10గం.లకు మియాపూర్ డిపోకు చేరుకుంటుందన్నారు. ఒక్కరికి రెండు వేల రూపాయలు ఉంటుందన్నారు. వివరాలకు ఫోన్. నెం. 8500309052, 7659029882, 9959226153 సంప్రదించాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతర కృషి



### గుమ్మడిదలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల, జూన్ 9 (నిఘా న్యూస్):** అభివృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి దేవాలయం నుండి గుమ్మడిదల వరకు రెండు కోట్ల 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు, అన్నారం నుండి ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ వరకు కోటి పది లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, కొత్తపల్లి నుండి నాగిరెడ్డి గూడ మీదుగా శివాయి గూడ వరకు కోటి 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న బిటీ రోడ్డుకు, గుమ్మడిదల నుండి నాగిరెడ్డి గూడ మీదుగా కొత్తపల్లి వరకు రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలతో చేపట్టనున్న బిటీ రోడ్డు పనులకు, రామిరెడ్డి బావి నుండి కానుకుంటా వయా వీరారెడ్డిపల్లి–మొల్లగూడ వరకు రెండు కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కానుకుంట నుండి సికింద్లాపూర్ దేవాలయం వరకు ఒక కోటి 85 లక్షల రూపాయలు బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్మడిదల జాతీయ రహదారి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు అయినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సంక్షేమ పథకాలను సైతం పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందిస్తున్నామని తెలిపారు.

రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలూ లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సురేష్, షేక్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ : బిజెఆర్



**భువనగిరి, జూన్ 9 (నిఘా న్యూస్):** పేదోడు కలలుగన్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారు రాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, అధికారులు పేదల ఇంటి వద్దకే వచ్చే ఇళ్లను మంజూరు చేస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో నేడు పేదోడి కళ సాకారమవుతుందని అదేవిధంగా బ్రహ్మంగారి గుడి నుండి సీతానగర్ వరకు పెద్ద మురికి కాలువకు 30లక్షల నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు. జంకన్నగూడెం సీతానగర్‌లో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు రాకుండా మంచినీటి పైపులైన్ నిర్మాణం ఎన్నో సంవత్సరాలుగా ఉన్నటువంటి కరెంటు స్తంభాలు విరిగిపోయే ప్రమాదంలో ఉన్నటువంటి వాటిని నూతన స్తంభాలు ఏర్పాటు చేసి అదనంగా విద్యుత్ ట్రాన్స్ ఫారములు ఏర్పాటు చేయించడం జరిగిందని భువనగిరి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండిఏ ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి భువనగిరి ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపే శివ కుమార్, కూర శివకుమార్, చందుపట్ల విశ్వేశ్వరరావు, కూర నాగేందర్,ఉట్కూరి భరత్ గౌడ్, ఎండి.షఫీఖాన్, రాసామళ్ళ రవి, లబ్ధిధారులు బీరకాయల అనిత, సుధ, ఉమ పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రతిభా వంతులకు నేడు నగదు పురస్కారం



**పటాన్‌చెరు, జూన్ 9 (నిఘా న్యూస్):** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక స్థైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు, పరీక్ష సామాగ్రి సైతం అందించడం జరుగుతోందని తెలిపారు. అదే విధంగా ఫలితాల్లో అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను సైతం ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు పాండురంగం రాథోడ్, నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో టియుడబ్ల్యూజె సభ్యత్వ నమోదు



**మధిర, జూన్ 9 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కొంతమంది జర్నలిస్టులకు సభ్యత్వాన్ని అందజేశారు. ముందుగా ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇప్పటివరకు మధిరలో చేపట్టిన సభ్యత నమోదును పరిశీలించారు.ఈ సందర్భంగా రామ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అనేక సంవత్సరాలుగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి పలు సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు సాధించిన ఘనత టియుడబ్ల్యూజె కే దక్కుతుందన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని తాము కోరగా, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించిందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు.అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే (ఐజేయు) పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు తమ యూనియన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వం ద్వారా వచ్చిన రూ. 8,200 నగదును పాగి బాలస్వామి జిల్లా బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి నాగెళ్ళ శివానంద్, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం అధ్యక్షుడిగా రాఘవేంద్ర చారి



**అంబర్‌పేట, జూన్ 9 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ యువమోర్చా నూతన అధ్యక్షుడిగా వజ్రోజు రాఘవేంద్ర చారి నియమితులయ్యారు. ఈ మేరకు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు చారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర చారి మాట్లాడుతూ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో డివిజన్ యువమోర్చా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి, జి కిషన్ రెడ్డి, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌతం రావు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు, పదాధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.


## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్

### హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులు




**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈవిఎం, వివిప్యాడ్ వేర్ హౌస్ గోడౌను ను సోమవారం జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి గౌతంతో కలిసి ఛీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ, జిల్లా ఎన్నికల అధికారి, పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్ హౌజ్ సీల్ తెరిచి గోడౌన్ లోని ఈవిఎం, వివిప్యాడ్ లు భద్రపరిచిన పెట్టెలను పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లను భద్రపరిచిన పెట్టెలను తెరిచి పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లకు సంబంధించి భద్రత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి సిఈఓకు వివరించారు. తనిఖీ అనంతరం వారి సమక్షంలోనే గోడౌన్ తాళం వేసి సీల్ చేయడం జరిగింది. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి పూలమొక్కతో సిఈఓకు స్వాగతం పలికారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పవర్ క్వీన్స్ ఫిట్ నెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఆర్డీవో



**షాద్‌నగర్, జూన్ 9 (నిఘా న్యూస్):** మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత సూచించారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలో ఎస్.ఆర్.కె ఫిట్ నెస్ క్లబ్ జిమ్ అధినేత షారుక్ ఖాన్ సారథ్యంలో పవర్ క్వీన్స్ ఫిట్ నెస్ క్లబ్ ను స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత స్థానిక మహిళలతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ అధినేత షారుఖ్ ఖాన్ ఆర్డీవోకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జిమ్ లో ఏర్పాటుచేసిన పలు యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున అత్యాధునిక జిమ్ ఏర్పాటు చేయడం మహిళల సాధికారతకు పట్టం కట్టే విధంగా ఏర్పాట్లు చేయడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. మహిళలు ఆరోగ్యంగా పటిష్టంగా ఉన్నప్పుడే సమాజంలో మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటు చేయడం విశేషమని అభినందనలు తెలిపారు.

## హంపోలి కే నుండి వట్టోలి శివారుకు రహదారి మంజూరు



**భైంసా, జూన్ 9 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే పవర్ రామారావును సోమవారం భైంసా లోని తన స్వగృహంలో ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కు భైంసా మండలంలోని హంపోలి కే గ్రామం లోని రైతులు స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ను కలిసి గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. హంపోలి కే నుండి వట్టోలి శివారుకు వెళ్లే దారి మంజూరు చేయగలరని కోరగా.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధించిన అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు ప్రారంభించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు అశోక్ బండారి గ్రామ ప్రజలు లక్ష్మణ్, దత్తు పటేల్,బాబు, నగేష్ ,దర్శన్,భీముడు,దర్శన్ వారితో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**శామీర్‌పేట, జూన్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్ పేట)లో 2025-26 సంవత్సరానికి గాను అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో గల బి ఎస్ సి- (బి జెడ్ సి, ఎం జడ్ సి, ఎం ఎస్ డి ఎస్, ఎం ఎస్ సి, ఏ ఐ ఎం ఎల్) బి కాం-(క్యాంప్, బి ఎ) కోర్సులు కలవు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులు. జూన్ 23వ తేదీ లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, 8 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కళాశాల సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ ఎదురుగా శామీర్ పేటలో కలదు. కావున విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.



# చేను గెట్ల తగాదాల విషయమై దాడి

### ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు

**కారేపల్లి, జూన్ 9(నిఘా న్యూస్):** కారేపల్లి మండలం మంగళితండాలో పక్క పక్కన పంట చేలు గల ఇద్దరు మధ్య గెట్టు తగాదా విషయమై దాడి చేసిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మంగళితండాకు చెందిన ఎర్రనాగుల హుస్సేన్, తేజావత్ మోహన్‌లాల్ కుటుంబాల మధ్య కొంతకాలంగా చేల మధ్య గెట్టు విషయమై తగాదాలు నడుస్తున్నాయి. ఈ విషయమై సోమవారం మంగళితండాలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అప్పటికే దాడికి పథకం వేసుకున్న ఎర్రనాగుల హుస్సేన్, అతని కుమారులు నాగరాజు, వీరన్న లు కత్తులు, గొడ్డళ్లకు పంచాయతీకివచ్చి అక్కడ ఉన్న మోహన్‌లాల్, అతని భార్య భారతి, కుమారుడు నాగేందర్‌లపై దాడి పాల్పడారు. ఈ దాడిలో ఆ ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిని గ్రామస్తులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. బాధితుడు మోహన్ లాల్ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బీ.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉప్పల్ మెట్రో వద్ద గుర్తు తెలియని మృతదేహం



**ఉప్పల్, జూన్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిధిలో జరిగింది. ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ బ్లూ కోల్ట్స్ ఆదివారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఉప్పల్ నాగోల్ మెట్రో స్టేషన్ దగ్గర ఓ గుర్తు తెలియని వ్యక్తి, వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసుగల వ్యక్తి అపస్మారక స్థితిలో పడియన్నాడని తెలియడంతో అక్కడికి చేరుకొని వెంటనే 108సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి వ్యక్తిని పరిశీలించగా అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు. మృతిని ఒంటిపై నలుపు, గ్రీన్ కలర్ షర్ట్, గీతల బ్రౌన్ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. చూడడానికి బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తుందని వారు తెలిపారు. శరీరంపై ఎటువంటి గాయాలు లేవని అంబులెన్స్ సిబ్బంది సహాయంతో గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. మృతుడు వడదెబ్బతో లేదా అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి సంబంధించిన బంధువులు గాని కుటుంబ సభ్యులు గాని స్నేహితులు గాని ఎవరైనా మృతుడిని గుర్తించినట్లయితే ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని వారు కోరారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**హత్నూర, జూన్ 9 (నిఘా న్యూస్):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన హత్నూర గ్రామ శివారులోగల వ్యవసాయ క్షేత్రంలో చోటు చేసుకుంది. హత్నూర గ్రామానికి చెందిన మంగలి నర్సింలు అనే రైతు తన వద్ద ఉన్న రెండు ఎడ్లను మేత కోసం తీసుకెళ్లాగా. అక్కడే ప్రమాదపు స్తంభాల కిందకు వేలాడుతున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తీగలు తగిలి ఒక ఎద్దు మృతి చెందినట్లు బాధితుడు వాపోయాడు. గత వారం రోజుల క్రితం వడ్డీకి అప్పు తెచ్చి టేక్మాల్ పశువుల సంతలో లక్ష యాభై వేల రూపాయలు వెచ్చించి రెండు ఎడ్లను కొనుగోలు చేశానని. అందులో నుండి ఒక ఎద్దు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిందని కంటతడి పెడుతూ లోనికి గురయ్యాడు. ఒక దిక్కు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారులు ఎలాంటి భద్రత ఏర్పాట్లు చేయకపోవడం. వ్యవసాయ పొలాల వద్ద ప్రమాదకరంగా విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులతో మొర పెట్టుకున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు గ్రామస్తులు మండిపడ్డారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# శారీరక రుగ్మతలకు యోగాతో పరిష్కారం



**బెల్లంకొండ, జూన్ 9 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో శ్రీను నాయక్ ఎంపీడీవో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మండల యోగా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో యోగాంధ్రలో భాగంగా జెండా చెట్టు పెద్ద బజార్ నందు గ్రామస్తులకు యోగపై అవగాహన కల్పించి యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గిరి రెడ్డి ఈవో పై ఆర్‌డి వెంకటగిరి రెడ్డి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది గ్రామస్తులు ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య యోగా టీచర్లు కోటేశ్వరమ్మ వెంకట్ రెడ్డి గ్రామ పెద్దలు కాశియ్య నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని ఎన్నికపై పిటిషన్ కొట్టివేత

**● రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆనందోత్సవాలు ● ర్యాలీలు నిర్వహించిన సిపిఐ కార్యకర్తలు**



**ఖమ్మం, జూన్ 9 (నిఘా న్యూస్):** 2023 నవంబర్ మాసంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయాన్ని అందిస్తే ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం పాలు చేయాలని కొందరు ప్రయత్నించారు. ప్రజాభిమానం పక్షానే న్యాయం నిలబడుతుందన్న నానుడి నిజం చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కమ్యూనిస్టు వ్యతిరేకులను భంగపాటుకు గురి చేసింది. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో కూనంనేనికి మరో విజయం దక్కింది. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజక వర్గం నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన కూనంనేని సాంబశివరావుకు నియోజక వర్గ ప్రజలు పట్టం కట్టారు. కూనంనేని ప్రజాభిమానం ముందు నిలబడలేక ఎన్నికల్లో చతికిలబడిన కొందరు ఎన్నికల అఫిడవిట్లో తప్పుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయస్థానం కూనంనేనిపై దాఖలైన పిటిషన్ ను కొట్టివేస్తూ సోమవారం తీర్పునిచ్చింది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ శ్రేణులు, రైతు, కార్మిక వర్గాలు, పేదలు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. కొత్తగూడెం నుంచి రెండవ దఫా శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత అటు చట్ట సభల్లోనూ ఇటు ప్రజాబహుళ్యంలోనూ కూనంనేని ప్రజలకు తలలో నాలుకలా మారారు. ఒక పక్క మిత్రపక్షంగా వ్యవహరిస్తూనే ప్రజా సమస్యలపై ప్రశ్నలు ఎక్కుపెట్టడంలోనూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలోనూ ఎక్కడ రాజీ ధోరణిని అవలంభించక పోవడం కూనంనేని పట్ల ప్రజల్లో అమిత గౌరవం ఏర్పడింది. శాసనసభలో కూనంనేని మాట్లాడుతుంటే ప్రజలు హర్షిస్తున్నారు. సింగరేణి సమస్య మొదలు రైతాంగం, వ్యవసాయ కార్మికులు, విద్యార్థి యువజనులు, మహిళలు ఇలా సమస్య ఎవరిదైనా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దాని పరిష్కారానికి కృషి చేయడంలో కూనంనేని కృతకృత్యులయ్యారు. అవసరమైనప్పుడు మద్దతునిస్తూనే ప్రశ్నించాల్సినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కూనంనేని వారధిలా మారారు. 18 మాసాల కాలంలో కూనంనేని పనితీరు రాజకీయాలకు అతీతంగా పలువురి ప్రశంసలు పొందింది. ఇటువంటి సమయంలో కోర్టు తీర్పు సోమవారం రాబోతుందని తెలిసి ప్రజలు ఒక్కింత ఆందోళనకు గురయ్యారు. ప్రజల పక్షాన నిలబడిన ప్రజా నాయకుని పట్ల తీర్పు ఏవిధంగా వస్తుందోనన్న ఆలోచన కొందరిలో కలిగింది. న్యాయస్థానం సానుకూల తీర్పునిచ్చిందని ప్రత్యర్థులు భంగపాటుకు గురయ్యారన్న వార్త తెలియగానే రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. కూనంనేని ఎన్నికకు సంబంధించి వెలువడిన తీర్పు భవిష్యత్తులో ప్రజాభిప్రాయాన్ని కాదని రకరకాల చిక్కులు సృష్టిస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేసే వారికి ఈ తీర్పు గొడ్డలి పెట్టుగా మారింది. ఇదే సమయంలో ఈ తీర్పు కూనంనేని సాంబశివరావు బాధ్యతను మరింత పెంచింది. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ పట్టణాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఇది ప్రజా విజయంగా సిపిఐ, వివిధ సంఘాల నేతలు అభివర్ణించారు. ఈ తీర్పు పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, వివిధ ప్రజా సంఘాల నేతలు, సింగరేణి కార్మిక సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు హర్షం వెలిబుచ్చారు.

## ఓఆర్ఆర్ లోపల..

# టూ, త్రీ వీలర్ విద్యుత్ వాహనాలు రావాలి

**ఆదర్శ టీవీఎస్ షో రూమ్'ను ప్రారంభించిన మంత్రి పొన్నం ఆకాంక్ష**



**మల్కాజిగిరి, జూన్ 9 (నిఘా న్యూస్):** ఓఆర్ఆర్ లోపల టూవీలర్, త్రీ వీలర్ ఆటోలు అన్ని ఎలక్ట్రిక్ వాహనాలు రావాలని ఆశిస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ట్రాన్స్పోర్ట్ డీలర్ ఆదర్శ సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి వాణినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న 'ఆదర్శ టీవీఎస్ షో రూమ్' ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రాంతంలో టూ వీలర్ వాహనాలు మరింత అందుబాటులో ఉండాలని తెలంగాణ ట్రాన్స్పోర్ట్ డీలర్ ఆదర్శ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ షోరూం ప్రారంభించడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ షోరూం ప్రారంభంతో వినియోగదారులకు టీవీఎస్ వాహనాలు సమీపంలోని షో రూంలో కొనుగోలుకు అందుబాటులో ఉండనున్నా యని ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టీవీఎస్ మోపెడ్ నుండి అడ్వాన్స్ టూవీలర్ వాహనాల వరకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఈవీ టివిలర్ టీవీఎస్ ద్వారా వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా టీవీఎస్ బ్రాండ్ ఇమేజి మోటర్ ఫీల్డ్‌లో మరింతగా ప్రజల విశ్వాసం పొందాలని, ఈ షోరూం ప్రారంభించుకున్న సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, ఎలక్ట్రానిక్ టు వీలర్ వాహనాలు వాడడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఈవీ వాహనాలకు టాక్స్ మినహా యింపు ఇచ్చిందన్నారు. హైదరాబాద్ లో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈవీ పాలసీని ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. టూ వీలర్స్ ,రంగంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ విప్లవం రావాలన్నారు.

# షీ టీమ్స్ పని విధానంపై విద్యార్థులకు అవగాహన



**వరంగల్, జూన్ 9 (నిఘా న్యూస్):** షీ టీమ్స్ మహిళ సిఐ సుజాత మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎమ్ కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వండి, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్‌గా పెట్టుకోవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ హెడ్ మాస్టర్ షీ టీమ్స్ సిఐ కె.సుజాత, ఉపాధ్యాయునిలు, 200సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదిగితేనే బీసీలకు గుర్తింపు





**● ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ హామీ**
**● శివనగర్‌లో నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనం**
**● ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్**

**జిన్నారం, జూన్ 9 (నిఘా న్యూస్):** బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులు 15 లక్షలు వెచ్చించి నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణనను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. ముదిరాజ్ ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లానని త్వరలో ఆ సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వీర్నల సత్యనారాయణ,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ ఎంపీటీసీ మహేష్, నీరుడి కృష్ణ, నర్సింలు, అశోక్, అన్వర్ పటేల్,మహేష్, శ్రీనివాస్, జాకీ, మల్లేష్, నర్సింలు, కాంగ్రెస్ శ్రేణులు,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఐదు లక్షల సాయం



**మల్కాజిగిరి, జూన్ 9 (నిఘాన్యూస్):** అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందిన జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఎస్ఎఫ్ఏ ఉద్యోగి నాగరాజు కుటుంబానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఐదు లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, పిసిసి డెలిగేట్ ఆర్.చంద్రశేఖ ర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, అల్వాల్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి, మల్కాజిగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీనివాస్, జీ.కృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీశైలం, బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రజా వాణికి మూడే ఫిర్యాదులు..!




**మల్కాజిగిరి, జూన్ 9 (నిఘాన్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజు అధ్యక్షతన సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో శానిటేషన్ - 1, ఎలక్ట్రికల్ - 2 సంబంధించి ఫిర్యాదులు స్వీకరించినట్లు డిసీ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**పటాన్‌చెరు, జూన్ 9 (నిఘా న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన 19 లక్షల 85 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, ప్రమోద్ గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పాఠకుల అభిప్రాయాలకు అనుగుణంగా వార్తలు రాయాలి

**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**



**నాంపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** ఆధునిక యుగంలో జర్నలిజం చరిత్రాత్మకమైన మార్పు లు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం నాంపల్లి లోని మీడియా అకాడమీ భవనంలో మేడ్చల్ మల్కాజ్గిరిలోని పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు. పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాషలో వ్రాయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిజం గతం వర్తమానం భవిష్యత్తు మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్.వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**పెబ్బేరు, జూన్ 9 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం గుమ్మడంలో తహశీల్దార్ మురళిగౌడ్ అధ్యక్షతన, రాంపురం, గుమ్మడం గ్రామంలో డిప్యూటీ తహశీల్దార్ నందకిషోర్ అధ్యక్షతన సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యపై గుమ్మడంలో ఐదు దరఖాస్తులు, రాంపూర్ గ్రామంలో ఆరు దరఖాస్తులు అందాయని ధరణి పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మార్వో మురళీ గౌడ్ భరోసానిచ్చారు. మంగళవారం గుమ్మడం, శాఖాపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సు ఉంటుందని ఇట్టి అవకాశాన్ని ప్రజల వినియోగించుకోవాలని చెప్పారు.

# గిరిజనులు అడవుల్లో ఉండడమే నేరమా..?

- ఆపరేషన్ కగార్ పేరుతో హత్యలు చేయడం దారుణం
- కాకతీయ విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, జూన్ 9 (నిఘా న్యూస్):** ఆది వాసి గిరిజన బిడ్డలపై ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారత ప్రాంతాల్లోని అమాయకపు ఆదివాసీ బిడ్డలను కాల్చి చంపడం దారుణమని ఎమ్మెల్యే నాయిని అన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు శాంతి చర్చలు జరపాలని డిమాండ్ సమర్థిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూన్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ఆపరేషన్ పేరుతో నిజాయితీగా జీవిస్తున్న గిరిజన కుటుంబాలు లక్ష్యంగా మారుతున్నాయి. బీజేపీ ప్రభుత్వానికి ఒకే ఒక్క దౌర్భాగ్యం ప్రశ్నించే గొంతులను, విభిన్నమైన జీవనశైలిని అణగదొక్కడమే లక్ష్యంగా ఉంది. కగార్ అనే పేరు పెట్టుకుని గిరిజనులను లక్ష్యంగా చేసుకోవడం అనేది ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనం. బీజేపీ ప్రభుత్వానికి గిరిజనుల జీవితాలకు విలువ లేదని, వారు అడవిలో ఉన్నారనే కారణం చేత మారణకాండలో అమాయకులను చంపడం దుర్మార్గమైన ఆలోచన అని మండి పడ్డారు. ఒక అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్యంలో ఈ విధమైన సంహార రాజకీయాలకు తావు లేదని అన్నారు. గిరిజనులకు మీద తుపాకీ గురిపెట్టే ప్రతి దుష్ట శక్తికి మేము ఎదురు నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఆపరేషన్ కాగర్ తక్షణం నిలిపేయాలి. గిరిజనులపై దాడులు మానేయాలని శాంతియుత



చర్చలతో పరిష్కార మార్గాలను అన్వేషించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పక్క దేశాలకు శత్రు దేశాలకు చర్చలకు అనుమతి ఇస్తున్నారు కానీ మన బిడ్డలు చర్చలకు సిద్ధం అన్నకూడా ఆపడం లేదు, కాగర్ పేరు తో కేంద్ర ప్రభుత్వం అమాయకులైన గిరిజనులను చంపడం అన్యాయం అని ఆయన నిలదీశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కుచన రవళి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, యూనివర్సిటీ విద్యార్థి విభాగ నాయకుడు అలువాల కార్తీక్, యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్, భరత్ బచావో వెంగళ్ రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు శ్రవణ్, మహేష్, క్రాంతి, భువన్, శివ, మనోహర్, సనత్ జయసూర్య, మనోహర్, శరత్,జున్ను రాజు, అరూరి రంజీత్, హతి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అయినాల చైతన్య




**తుర్కపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రైతు చట్టంలో భాగంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నది. సోమవారం తుర్కపల్లి మండలంలోని మాదాపురం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. గ్రామ ప్రజలు వారి భూ సమస్యలు సంబంధించిన దరఖాస్తులు రెవెన్యూ అధికారులకు ఇస్తున్న తీరును పరిశీలించారు. ఈ దరఖాస్తులను వెంటనే విచారించి వారికి తగిన న్యాయం చేయాలని అధికారులకు సూచించడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తుర్కపల్లి మండల తాసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ ఆర్ ఐ రెవెన్యూ సిబ్బంది ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బీజేపీ నేతలు



**తూప్రాన్, జూన్ 9 (నిఘా న్యూస్):** మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అమృత కాలం సేవ, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్ల సందర్భంగా తూప్రాన్ మండలంలో భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల కమిటీ అధికారికంగా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి కిష్టాపూర్ గ్రామంలో వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పిట్ల శేఖర్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు కర్ణాకర్, మండల నాయకులు నాగరాజు గౌడ్, తొంట సతీష్, ఆడెపు శేఖర్, నవీన్, చింటూ శ్రవణ్, తరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులపై రాయితీ కల్పించండి



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి జర్నలిస్టుల వినతి పత్రం

**శేరిలింగంపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ తో పాటు కార్యవర్గ సభ్యులు కోరారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకుగాను ఫీజులు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా ఉన్న ఫీజులో 50 శాతం రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విద్యాశాఖ ప్రత్యేక సర్కులర్ ను జారీ చేశారని గుర్తు చేశారు. మరో మూడు రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత విద్యాశాఖ అధికారులు సకాలంలో స్పందించి రాయితీకి సంబంధించిన సర్కులర్ ను జారీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండురంగా రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్, జైరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరండి

### అధ్యాపకుల ఇంటింటి ప్రచారం



**పెబ్బేరు, జూన్ 9 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు సోమవారం పెబ్బేరు మండలంలోని పదో తరగతి పాసైన విద్యార్థుల యొక్క గ్రామాలలో పాత పల్లి అయ్యవారిపల్లి జానంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నివాసాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. తమ కళాశాలలో మౌలిక వసతులు ఉన్నాయని, అనుభవమైన అధ్యాపకులు ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలను అందిస్తుందని తెలిపారు.కళాశాలలో తెలుగుతోపాటు ఇంగ్లీష్ మీడియం ఉన్నదని, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ అడ్మిషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటుకు వెళ్లి వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి నష్టపోవద్దని, ప్రభుత్వ కళాశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలలో జరిగిన విద్యార్థులకు ఇంజనీరింగ్ సీట్లలో 10శాతం రిజర్వేషన్ సీట్లు ఇంజనీరింగ్ చదువుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, జాకీర్ హుస్సేన్, నవీన్ కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య



**వికారాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓ.పి, ఐ.పి వైద్య విభాగంలో సోమవారం నుండి వైద్య సేవలు ప్రారంభం అయ్యాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య తెలిపారు. సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య ఆసుపత్రిలో వైద్య సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, రిటైర్డ్ సీనియర్ సహాయకులు మధుకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ బస్తి వాసులకు త్వరలో ఇళ్ల కేటాయింపు

### ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్



**ముషీరాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ బస్తిలోని దళిత కుటుంబాల ఇళ్లను కూల్చివేసి 15నెలలు కావస్తున్నా తమకు పునరావాసం కల్పించడం లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తామని పట్టించుకోవడం లేదని బస్తి వాసులు సోమవారం ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అందజేస్తూ గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని చొరవతో స్పందించిన డా.కె లక్ష్మణ్ తక్షణమే హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనిరుధ్ దురిశెట్టి రాష్ట్ర రవాణా శాఖ,బిసి సంక్షేమ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడారు. నిరుపేద దళిత కుటుంబాలు ఇళ్లు కోల్పోయి గత 15నెలలుగా నిరాశ్రయులుగా జీవిస్తున్నారని,కూల్చిన వెంటనే ఇళ్లు కేటాయిస్థామన్న ప్రభుత్వ అధికారులు ఇన్ని నెలలు గడుస్తున్నా ఎందుకు ఇళ్లు కేటాయించలేదని ప్రశ్నించారు.పేదలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, కలెక్టర్ అతి త్వరలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు లక్ష్మణ్ బస్తి వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ బస్తి వాసులు ఎం.బి కృష్ణ, ఆనంద్ రావు, జ్ఞానేశ్వర్, ఇందు పద్మావతి, పూజరేఖ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సందర్శించిన ఆర్డిఓ

### డివిజన్ మొత్తంలో 2,183 దరఖాస్తులు



**తూప్రాన్, జూన్ 9 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం కిష్టపూర్, వెంకటాయపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సందర్శించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తూప్రాన్ డివిజన్ మొత్తంలో 2182దరఖాస్తులు వచ్చాయని దీనిలో సాదాబైనామ,పిఓటి దరఖాస్తులే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు, గ్రామ ప్రజలతో రైతులతో మాట్లాడుతూ వారిచ్చే భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించి సదస్సు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులకు ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించాలన్నారు. ఏర్పడ్డ భూ సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.ఈ సదస్సులో వచ్చే సాదబైనామా, పిఓటి. దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకు పరిష్కారం చూపుతామని తెలిపారు. కాస్తు ఫిజికల్ పోజిషన్ లో ఏదైనా తగాదాలు ఉంటే సివిల్ కోర్టును ఆశ్రయించాలని ఆర్డిఓ జయ చంద్రారెడ్డి అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు, రైతులకు ఇది ఒక సువర్ణ అవకాశమని, ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ. కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను తిరస్కరిస్తే వివరాలు ప్రకటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్ 9 (నిఘా న్యూస్):** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు (70) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్‌లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్‌కు వెళ్లిన యువతి అదృశం



**అంబర్‌పేట, జూన్ 9(నిఘా న్యూస్):** బర్త్ డే ఫంక్షన్‌కు వెళ్లిన యువతి కనిపించకుండా పోయిన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాచిగూడ నెహ్రూ నగర్ కు చెందిన ఆశ్రియా బేగం కుమార్తె సుమ్మయ్యా ఊస్నా(17) ఆదివారం మధ్యాహ్నం తమ స్నేహితురాలు షమీంతో కలిసి శివం రోడ్ లో జరిగిన ఖాజా మోహియుద్దిన్ పుట్టినరోజు వేడుకలకు వెళ్ళింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లిన యువతి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఈ విషయమై తల్లి కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గొరిగె బక్కయ్య బాక్స్ క్రికెట్ జోన్ ప్రారంభం







**పీర్జాదిగూడ, జూన్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ పలని గార్డెన్ సమీపంలో గొరిగే బక్కయ్య క్రికెట్ జోన్ ను న్యాయవాది గురిగి మల్లేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చంద్రారెడ్డి, గొరిగే బిక్షపతి కురుమ పెంటయ్య, కృష్ణ, బొంగు రమేష్ ఈగ సంతోష్ కురుమ సంఘం నాయకులు గొర్రెగే రమేష్ కురుమ, గొరిగే మల్లేష్ కురుమ చిందం వెంకటేష్ కురుమ, బర్ల కృష్ణ కురుమ జన్ని రఘు కురుమ, బట్కిరి బీరప్ప కురుమ బండ లక్ష్మయ్య కురుమ మహేష్ కురుమ దేవేందర్ కురుమ శ్రీకాంత్ కురుమ భరత్ కురుమ మణిదీప్ కురుమ డాక్టర్ గొరిగే రాజేందర్ ముత్యం గారి రాజు, గొరిగే జంగయ్య, బాలం శ్రీశైలం గుదే నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థత

### మూలపెద్దమ్మ దేవరలో కళ్లు తిరిగి పడిపోయిన అఖిల

**నంద్యాల,జూన్9(నిఘా న్యూస్):** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అస్వస్థతకు గురయ్యారు. స్పృహ తప్పికిందపడిపోయారు. ఆ వివరాల్లోకి వెళితే.. అఖిల ప్రియ దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన మూల పెద్దమ్మ దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ దీపాన్ని మోశారు. గరుడ దీపం మోసిన తర్వాత ఆమె అస్వస్థతకు గురయ్యారు. బీపీ కారణంగా స్పృహ తప్పిపడిపోయారు. ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. భూమా అఖిల ప్రియ అస్వస్థతకు గురయ్యారని తెలియటంతో టీ-డీపీ శ్రేణులు భారీగా ఆస్పత్రికి చేరుకున్నారు. డబ్ల్యూ గోవిందిన్నె మూల పెద్దమ్మ దేవరకు జిల్లాలో ఎంతో విశిష్టత ఉంది. 11 ఏళ్ల తర్వాత ఇప్పుడు దేవర జరుగుతోంది. ఆదివారం నుంచి దేవర మొదలైంది. మొత్తం మూడు రోజుల పాటు- దేవర జరగనుంది. 8వ తేదీ దేవీ ఉత్సవం జరిగింది. ఈ రోజు(సోమవారం) గండదీప పూజలు జరిగాయి. 10వ తేదీన.. అంటే మంగళవారం ఎల్లమ్మ పూజలు జరుగుతాయి. ఎల్లమ్మ పూజలతో దేవర ముగుస్తుంది. దేవర నేపథ్యంలోనే గోవిందిన్నె జన సంద్రంగా మారింది. బంధుమిత్రులతో గ్రామంలోని ఇళ్లు కళకళలాడుతున్నాయి.

## 18ఏళ్లు నిండిన వారు మహిళా సంఘంలో సభ్యులుగా చేరాలి

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క
- మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్స్ ఏర్పాటు



**శామీర్‌పేట/కలెక్టరేట్, జూన్ 9 (నిఘా న్యూస్):** సచివాలయంలో మంత్రి సీతక్క, సిఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ మహిళా సంఘాల చే సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్స్ ఏర్పాటు, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు, దివ్యాంగులు, వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాల చే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యూనిఫాంల సరఫరా తదితర అంశాలపై సమీక్ష హాజరైన పి అర్ ఆర్ డి సెక్రటరీ లోకేష్ కుమార్, సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్, పి అర్ ఆర్ డి డైరెక్టర్ సృజన, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్జెండర్ పర్సన్ సాధికార శాఖ డైరెక్టర్ శైలజ, ఇతర అధికారులు ఇందిరా మహిళాశక్తి పాలసి అత్యంత కీలకం తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్య సాధనలో మహిళల పాత్ర కీలకం అందుకే పల్లెల్లో, పట్టణాల్లో మహిళా స్వయం సహాయ సంఘాల్లో నూతన సభ్యులను చేర్పించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళ ,మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉండాలి. ఓటర్ లిస్టు తీసుకుని నూతన సభ్యులను ఐడేంటిపై చేయండి. మరి ముఖ్యంగా పట్టణ మహిళలు, దివ్యాంగులు, వయోధికులతో ప్రత్యేక మహిళా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసేలా కలెక్టర్లు చొరవ చూపాలి. పేదరిక నిర్మూళనలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన దివ్యా దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే బీర్ల



**రాజపేట, జూన్ 9 (నిఘా న్యూస్):** రాజపేట మండలం మండల కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి ఇందిరమ్మ ఇల్లు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాజపేట మండల కేంద్రంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసి మండల కేంద్రంలోని 193 ,లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు 275 ,మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆలేరు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలను అందించామని రెండో విడత ఇళ్ల పట్టాలను అందజేస్తామని ఇందిరమ్మ ఇండ్లు రానివారు నిరుత్సాహ పడొద్దు, ఆందోళన చెందొద్దు అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తామని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు సంక్షేమ పథకాలు ప్రజలలో ముందుకు తీసుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలలోకి ముందుకు తీసుక వెళ్తున్న అన్నారు. ఈ మండలంలో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలు జాతుల కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ముందుకు తీసుకు వెళ్తామని రాజపేట మండల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. మండల కేంద్రంలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిలే మహేందర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ ఆలేరు ఏఎంసి డైరెక్టర్ చిలువేరి బాలరాజు గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పొద్దున ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ రాజపేట మండల నాయకులు ఇంజ నరేష్ రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్ రాజపేట మండలకాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు బొంతు సుధాకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బల్లయాదేశ్ రంగు మహేందర్ గౌడ్, ఐరన్ నవీన్, రాజపేట ఎన్ఎస్సీ యు ఐపట్టణ అధ్యక్షుడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల నిలయంగా హాఫీజ్ పేట్

**బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్**




**శేరిలింగంపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ లో రోడ్లు, విధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ముఖ్యంగా రోడ్లు అద్వాన్నంగా మారడంతో వాహనాలు తిరిగి పరిస్థితి అక్కడే లేవు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేష్ యాదవ్ అన్నారు. చందనగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి కి వినతి పత్రం ఆనందజేశారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందాని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమైయం అయ్యింది అన్ని, సమస్యలను అధికారులుగాని,నాయకులు గాని పట్టించుకోవడం లేదని, ఇకనైనానాయకులు, అధికారులు మేలుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విదంగా పనిచేయాలని. లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదు అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**వలిగొండ, జూన్ 9(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి తండ్రి ముత్యం రెడ్డి తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో తొర్రూర్ నుండి వలిగొండ రోడ్డు మీద వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని వెంటనే హైదరాబాద్ లోని సాయి సంజీవిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుమారుడు సోలిపురం నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగంధర్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే మానవాళి సంక్షేమం

**తడి చెత్త పొడి చెతపై అవగాహన కల్పించిన కమిషనర్ వాణి రెడ్డి**



**తుక్కుగూడ, జూన్ 9(నిఘా న్యూస్):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణిరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 8వ రోజు తుక్కుగూడ పురపాలక సంఘ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం అవగాహాన కల్పించడం జరిగింది. దేవేందర్ నగర్ కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రత్యేక పారిశుధ్యం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను ఉద్దేశించి కమిషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే, మనమందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. మన ఇళ్లను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో, మన పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయొద్దని, తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి, ప్రతి ఇంటికి వచ్చే చెత్త ఆటో ట్రాలీలోనే చెత్తను వేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మున్సిపాలిటీ సుందరంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రశాంత్, సానిటేషన్ జవాన్స్ పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ఆధారిత బోధన: ఎంఈవో

**పాఠశాలలకు యూనిఫాం అందజేసిన ఎంఈవో**



**కారేపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ఆధారితంగా బోధన జరపటం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజ్ తెలిపారు. సోమవారం కారేపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దస్తుల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్బంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 50 మంది విద్యార్థుల సంఖ్య దాటిన ప్రతి పాఠశాలలో 5 కంప్యూటర్లు ఒక కంప్యూటర్ టీచర్ ని ఇచ్చి కంప్యూటర్ ద్వారా విద్యార్థులకు విద్యను అందించటం జరుగుతుందన్నారు. పాఠశాల పున్న ప్రారంభం కు ముందుగానే స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించిన ఉచిత దుస్తులు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులలో సౌకర్యాలు, బోధనపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పీ.వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ జీ. ఝాన్సీ సౌజన్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రామకోటి, శ్యామలాల్, ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మోతిలాల్ సీసీ లు బీ.చైతన్య, టీ.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కృష్ణంరాజుపై చర్యలు తీసుకోండి

**విజయవాడ సిపికి ఎన్డీఏ మహిళా నేతల ఫిర్యాదు**

**విజయవాడ,జూన్9(నిఘా న్యూస్):** విజయవాడ పోలీసు కమిషనర్‌ని ఎన్డీఏ కూటమి మహిళా నేతలు సోమవారం కలిశారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజుపై సీపీకి ఫిర్యాదు చేశారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని మహిళలను అభ్యతరకరంగా ధూషించిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ సీపీకి వినతి పత్రం ఇచ్చారు. సీపీని కలిసిన వారిలో టీడీపీ ఏపీ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆషా, బీజేపీ మహిళా నాయకురాలు బొడ్డు నాగలక్ష్మి, జనసేన నుంచి రవి సౌజన్య, కూటమి మహిళా నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నేతలు మీడియాతో మాట్లాడారు. రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రైతులు చేసిన త్యాగానికి ఈ రోజు కృష్ణంరాజు, కొమ్మినేని మాటలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళల గురించి అభ్యతరకరంగా మాట్లాడారని వాపోయారు. కృష్ణంరాజు, కొమ్మినేని అలా మాట్లాడటం సరికాదని చెప్పారు. సాక్షి మీడియాకి మొదటి నుంచి రాజధాని అమరావతిపై ఒక చిన్న చూపు ఉందని మండిపడ్డారు. రైతులు చేసిన త్యాగం మరువకూడదని చెప్పుకొచ్చారు కూటమి మహిళా నేతలు. ఆ రాజధాని ప్రాంతంలోనే వైఎస్ భారతిరెడ్డి కూడా ఉన్నారని.. ఇప్పటి వరకు సాక్షి మీడియా ఎందుకు ఖండించలేదని కూటమి మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలోని మహిళల గురించి ఈ విధంగా మాట్లాడటం దారుణమని అన్నారు. ఇప్పటికే కొమ్మినేనిని అరెస్టు చేశారని.. కృష్ణంరాజుని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణంరాజుని వెంటనే అరెస్ట్ చేస్తామని విజయవాడ పోలీసు కమిషనర్ అన్నారని తెలిపారు. జగన్ తమ రాజధానిలో మీ భార్య, పిల్లలు కూడా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలని అన్నారు. జగన్ ఎలా మాట్లాడాలో మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. సాక్షి మీడియా చైర్మన్‌గా వ్యవహారిస్తున్న భారతిరెడ్డి ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని కూటమి మహిళా నేతలు ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఐకేపీ రుణాలు

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన
- కొలతలకు ప్రకారం ఇల్లు నిర్మిస్తేనే బిల్లుల మంజూరు



**కారేపల్లి, జూన్ 9 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి డబ్బు లేకుంటే వారికి మహిళా సమాఖ్య ద్వారా రుణ సౌకర్యం కల్పించటం జరుగుతుందని ఎంపీడీవో జీ.సురేందర్, హౌసింగ్ ఏఈ నాగేందర్‌లు అన్నారు. సోమవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ ఇంటిని 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు.సిమెంట్,ఇటుక, ఐరన్ రాడ్ వంటి ఎంత పరిణామం అవసరమో తెలియజేశారు.ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసే ముందు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శికి తెల్పి దాని ఫోటోలు యాఫ్‌లో అప్లోడ్ చేయించుకోవాలన్నారు. దశల వారిగా ఫోటోల్ అఫ్‌లోడ్ చేస్తేనే బిల్లుల పైకం వస్తాయన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల సందేహాలకు అధికారులు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పట్టాభిరామ మందిరం నిర్మాణ పనులు పూర్తి



**కొలిమిగుండ్ల, జూన్ 9 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో ఉన్న గుండం ఆంజనేయ స్వామి వద్ద నూతనంగా శ్రీ పట్టాభిరామ మందిరం నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.

## సోనమ్‌కు వివాహేతర సంబంధం

- సుపార్టీ ఇచ్చి భర్త హత్యకు ప్లాన్
- మేఘాలయ పోలీసులు వెల్లడి

**ఇండోర్,జూన్9(నిఘా న్యూస్):** మేఘాలయా మర్డర్ కేసులో కొత్త కోణం బయటకు వచ్చింది.ఇండోర్‌కు చెందిన కొత్త జంట.. హనీమూన్‌కు వెళ్లి గల్లంతయన విషయం తెలిసిందే. భర్త రాజా రఘువంశీనీ .. భార్యే హత్య చేయించినట్లు మేఘాలయా పోలీసులు చెబుతున్నారు. సోనమ్‌కు వివాహేతర సంబంధం ఉందని, దాని వల్ల ఆమె కాంట్రాక్టు హంతకులతో భర్తను హత్య చేయించి ఉంటుందని మేఘాలయా పోలీసులు పేర్కొన్నారు. రఘువంశీ, సోనమ్‌లు మే 23వ తేదీన చిరంపుంజి వద్ద మిస్సైయ్యారు. వారం రోజుల తర్వాత రాజా మృతదేహాన్ని ఓ లోయలో గుర్తించారు. కానీ సోనమ్ కోసం వేట కొనసాగింది. వారం తర్వాత ఆమె తన స్వంత ఊరిలో ప్రత్యక్షమైంది. రాజా రఘువంశీ మర్డర్‌కు వివాహేతర సంబంధమే కారణమని మేఘాలయా పోలీసులు నమ్ముతున్నారు. బాయ్‌ఫ్రెండ్ రాజ్ కుశ్వాతో కలిసి భర్త మర్డర్‌కు ఆమె ప్లాన్ చేసిందన్నారు. కానీ కేసు వత్తిడి వల్ల జూన్ 8వ తేదీన వాళు సరెండర్ అయినట్లు– పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో సోనమ్ భాయ్‌ఫ్రెండ్ రాజ్ కుష్వా గురించి బాధిత కుటు–ంబీకులు మౌనం వీడారు. సోనమ్ వద్ద రాజ్ పనిచేసేవాడని, వాళ్లు ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్లు అని రఘువంశీ సోదరుడు విపుల్ పేర్కొన్నారు. కానీ రాజ్ కుష్వాను ఎప్పుడూ చూడలేదని, కేవలం అతని గురించి విన్నట్లు– విపుల్ తెలిపాడు. బహుశా రఘువంశీ మర్డర్ కేసులో సోనమ్ పాత్ర ఉండి ఉంటు–ందని విపుల్ తెలిపారు. కొత్త జంట ముందుగా గౌహతిలోని కామాఖ్యా ఆలయానికి వెళ్లాలని ప్లాన్ చేశారు. కానీ ప్లాన్‌ను మార్చుకుని ఎందుకు మేఘాలయా వెళ్లారో తెలియదని విపుల్ తెలిపాడు. హనీమూన్‌కు వెళ్లిన జంట అదృశ్యమైనా.. సోనమ్ ఎలా బ్రతికి ఉందన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మే 11వ తేదీన రాజా, సోనమ్‌లు పెళ్లి చేసుకున్నారు. మే 20వ తేదీన వాళ్లు హనీమూన్‌కు వెళ్లారు. ఆ తర్వాత రోజు వాళ్లు షిల్లాంగ్‌లో కనిపించారు. మే 23వ తేదీన పాపులర్ పిక్నిక్ స్పాట్‌కు వెళ్లారు. జూన్ రెండో తేదీన రఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అక్కడ ఓ మచ్చుకత్తి దొరికింది. కానీ జూన్ 8వ తేదీ వరకు సోనమ్ ఆచూకీ చిక్కలేదు. చివరకు యూపీలో ఓ దాబా వద్ద ఆమెను పట్టుకున్నారు.


# అక్రమ కేసును ఎత్తివేయాలి

**టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్**



**నిర్మల్ జిల్లా, జూన్ 9 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి పరిసరాల గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేయగ ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎటువంటి సంబంధం లేని జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు టియుడబ్ల్యూయు ఐజేయు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య మాట్లాడుతూ పర్యావరణనికి, జల కాలుష్యనికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలను ప్రచురిస్తే జీర్ణించుకోలేని ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు పిర్యాదుతో స్థానిక పోలీసులు కక్ష పూరీతంగా హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న సమయంలో జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు బనాయించడం సరైంది కాదని, అది ముమ్మాటికి ప్రశ్నించే వారి గొంతు నొక్కడ మేనని మండి పడ్డారు. ఎడిటర్‌పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూసల పోశెట్టి, గుమ్ముల అశోక్, యోగేష్ శర్మ, కూన రాజు, కైలాష్, రామొల్ల రాజేశ్వర్, జల్ద మనోజ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు లారీ డ్రైవర్ల మధ్య ఘర్షణ ఒకరు మృతి



**మధిర, జూన్ 9 (నిఘా న్యూస్):** మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నిదానపురం క్రాస్ రోడ్ వద్ద రోడ్ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేస్తున్నటువంటి బయటి రాష్ట్రాల నుంచి (అస్సాం–ఒరిస్సా) వచ్చిన ఇద్దరు లారీ డ్రైవర్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఘర్షణలో శిభ అనే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి అస్సాం రాష్ట్రానికి చెందిన సుమన్ పాండ్యా అనే వ్యక్తిని ఇనపరాడ్డుతో కొట్టి చంపినాడు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుని 24గంటల్లో పట్టుకున్న మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మధిర సిఐ మధు కేసు దర్యాప్తు చేపట్టారు.

# ఎంపిడీవో చాంబర్‌లో..

# అర్ధరాత్రి కాంగ్రెస్ నేతలతో చర్చలు

- నాయకుల లిస్టును ఫైనల్ చేసిన అధికారులు
- ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసంలో కాంగ్రెస్ జోక్యం తగదు
- సంక్షేమ పథకాలు అందించడంలో పేదలకు అన్యాయం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్




**కరీంనగర్, జూన్9 (నిఘా న్యూస్):** చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆరో పణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో వైఖరిపై జిల్లా స్థాయి అధికారులు సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముట్టడికి యత్నిం చడంతో పోలీసులు అరెస్ట్ చేశారని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. ముట్టడిలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకా లను పేదలకు అందించే క్రమంలో అర్హులైన నిరుపే దలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, ఇంది రమ్మ ఇండ్ల పథకంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో జిల్లా వ్యాప్తంగా అనేక అవతకవలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు. చిగురు మామిడి మండలంలో పూర్తిగా అధికార పార్టీ కాంగ్రెస్ కనుసన్నల్లోనే లబ్దిదారుల ఎంపిక జరగ డంతో అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతోం దని, అర్హులైన వారిని ఎంపిక చేయాల్సిన చిగురు మామిడి ఎంపీడీవో తన చాంబర్‌లో అర్ధరాత్రి వరకు కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టుకుని లబ్దిదారు లను ఎంపిక చేయడం వివాదాస్పదమైందని, ఎంపీడీవో స్థాయి అధికారి ఓ కాంగ్రెస్ కార్యకర్త లాగా వ్యవహరించడం సిగ్గుచేటని, లబ్దిదారుల ఎంపికలో, ఇందిరమ్మ కమిటీలు వేసినా అధికా రులు కూడా వారి విధులు సక్రమంగా నిర్వహిం చలేదని, ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ లబ్దిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల మితిమీరిన జోక్యంతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరో పణలు అంతటా నెలకొన్నాయని శ్రీనివాస్ ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపికలో చిగురుమామిడి ఎంపిడివోపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసు కుంటూనే అర్హులైన లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం పథకం పేరిట ఊరించినప్పటికీ ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూంలు ఇండ్లు నిర్మించినా పేదలకు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. పదేళ్ల పాటు పేదల సొంతింటి కల నెరవేలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కళ నెరవేరు తుందను కుంటే అర్హులకు అందకపోవడం బాధాకరమని, ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో స్నేహ పూర్వకంగా కొనసాగుతున్నప్పటికీ పేద ప్రజలకు అన్యాయం జరిగితే సిపిఐ చూస్తూ ఊరుకోదని, పేదల పక్షాన అండగా నిలిచి సర్కారు మెడలు వంచేలా పోరాటాలకు సీపీఐ సిద్దమవుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,అందె చిన్న స్వామి, మావురపు రాజు, తేరాల సత్య నారాయణ, బామండ్ల పెల్లి యుగేందర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్, మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు, కయ్యం తిరుపతి, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## బలిజ కాపు ఒంటరి తెగలను బీసీల్లో చేర్చాలి

### ఆంధ్రప్రదేశ్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సానా ప్రసాద్ పాదయాత్ర

**చంద్రగిరి, జూన్ 9(నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నేంద్రగుంట వద్ద ఆంధ్రప్రదేశ్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సానా ప్రసాద్ ను సోమవారం మాజీ వైస్ ఎంపీపీ తలారి బాలశంఖర్ శాలువా కప్పి సన్మానించారు. చిత్తూరు నుండి అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సానా ప్రసాద్ పాదయాత్రగా వెళ్లి బలిజ,కాపు, ఒంటరి,తెగల ను బీసీలుగా చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ కి ధ్రువ పత్రం సమర్పించడం కొనసాగుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### తహశీల్దార్ పర్వీన్ షేక్



**హత్నూర, జూన్ 9 (నిఘా న్యూస్):** భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ పర్వీన్ షేక్ అన్నారు. భూ భారతి చట్టం అమల్లో భాగంగా సోమవారం హత్నూర మండల పరిధిలోని మల్కాపూర్, నస్తిపూర్, ఎల్లమ్మ గూడెం, ఆక్వాంఛగూడ, గ్రామంలోని రెవెన్యూ సదస్సు నిర్వహించారు, ముందుగా రైతులు తమ సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు, వచ్చిన దరఖాస్తులకు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, దావూద్ హైమద్, ఆర్ఐ హరిబాబు, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బైంసా ముథోల్ ఆత్మ కమిటీల ఖరారు..?

### బైంసాకు సిద్ధం వివేకానంద(కుభీర్)
### ముథోల్‌కు గన్ను నర్సారెడ్డి (పుస్పూర్)



**భైంసా, జూన్ 9 (నిఘా న్యూస్):** సంవత్సర కాలంగా వాయిదా పడుతూ వస్తున్న భైంసా, ముథోల్ ఆత్మ కమిటీలు ఎట్టకేలకు ఖరారు అయి నట్లుగా తెలిసింది. భైంసా ఆత్మ కమిటీ చైర్మెన్‌గా ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ ప్రధాన అనుచరుడు సిద్ధం వివేకానంద నియమితులైనట్లుగా తెలిసింది. ఇక ముథోల్ ఆత్మ కమిటీ చైర్మెన్‌గా మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి అనుచరుడు గన్ను నర్సారెడ్డి నియమితు లైనట్లుగా సమాచారం. జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క సిఫారసు మేరకు వ్యవసాయ శాఖాధికారులు భైంసా, ముథోల్ ఆత్మ కమిటీల నియమాకపు జాబితాను ఉన్నతాధికారుల అనుమతి కోసం నివేదించినట్లుగా తెలిసింది. మంగళ, బుధవారాల్లో కమిటీల నియమాకపు ఉత్తర్వులు వెలువడనున్నట్లుగా తెలిసింది. ఒక్కో ఆత్మ కమిటీలో చైర్మెన్‌తో పాటు 24 మంది డైరెక్టర్లు, ఏడీఏ, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్‌తో కలిసి ఒక్కో కమిటీలో మొత్తం 27మంది సభ్యులుంటారు. కమిటీల పదవీకాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగనుంది.

## వరికి బదులు వాణిజ్య పంటలు వేయండి

- రైతుల అభివృద్ధి లక్ష్యంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



**మహేశ్వరం, జూన్ 9(నిఘా న్యూస్):** వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించడానికి, స్థానిక రైతులతో సంభాషించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని మన్సాన్ పల్లి, రామచంద్రగూడ గ్రామాలలో పర్యటించారు. రైతులతో మాట్లాడారు. వాణిజ్య పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అన్నారు. అధిక సాగుబడి అధిక దిగుబడి రావాలంటే వరికి బదులు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు వేస్తే అధిగ దిగుబడి వస్తుందన్నారు. రైతులు ఆ దిశగా నిరంతరం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో– కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్లూరిని అభినందించిన మంత్రి దామోదర



**హైదరాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. అడ్లూరిని అభినందించి, ఆశీర్వదించిన మంత్రి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన మంత్రి దామోదర. ఎస్సీ వర్గీకరణ, కుల గుణన, బీసీల రిజర్వేషన్ల పెంపు, మంత్రి వర్గంలో నలుగురు ఎస్సీలకు స్థానం కల్పించడం, స్పీకర్‌గా అవకాశం ఇవ్వడం వంటి అంశాలను గుర్తు చేసుకున్న మంత్రులు.

## యూరియా వాడకం తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి



### ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**తూప్రాన్, జూన్ 9 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ వారితో కలిసి కార్యక్రమాన్ని తూప్రాన్ మండలములోని నర్సంపల్లిలో నిర్వహించడం జరిగింది. తూప్రాన్ లో ప్రిన్సిపాల్, సైంటిస్ట్ వి. వరప్రసాద్, డాక్టర్ యం రాజశేఖర్ కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ యూరియా వాడకం తగించడంవల్ల నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, సాగు నీటిని ఆదా చేయడం, పంట మార్పిడి చేయడం వలన చీడపీడలను తగించ వచ్చన్నారు. వి. సౌమ్య టీచింగ్ అసోసియేట్ మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చని వివరించారు. రసాయనాలను అవసరాన్ని బట్టి వాడటంతో పాటు రశీదులను భద్రపరచడం, వరిలో సన్న గింజరకాలు వాటి లక్షణాలు పాటించాల్సిన పద్ధతులను వివరించారు, అంతేకాకుండా సంప్రదాయ పంటలతో పాటు ఇతర వాణిజ్య పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు ఆర్థికంగా వృద్ధి చెందాలన్నారు. ఇందులో మండల వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## తొలి రోజు సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు

### హుస్సేన్ సాగర్‌లో 16వ ఎడిషన్ మాన్‌సూన్ రెగట్టా ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 9 (నిఘా న్యూస్):** హుస్సేన్ సాగర్‌లో 16వ ఎడిషన్ మాన్‌సూన్ రెగట్టా సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొత్తం ఏడు విభాగాల్లో 127 మంది సెయిలర్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. తొలి రోజు ఆహ్లాదరకమైన వాతావరణంలో తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్–19 మిక్స్‌డ్ డబుల్ క్లాస్‌లో తనుజా కామేశ్వర్, శ్రవణ్‌లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. తొలిమూడు రేసులనూ గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచారు. ఇదే విభాగంలో రాష్ట్రానికే చెందిన దీక్షిత కొమ్మరవెల్లి, గణేష్ పీర్కట్ల రెండో స్థానంలో నిలిచారు. సబ్ జూనియర్ బాలుర విభాగంలో లోకల్ సెయిలర్ రిజ్వాన్ మహమ్మద్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ఆకట్టుకున్నాడు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించండి

- లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం
- ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం పర్యటనలో మంత్రి పొంగులేటి



**ఏదులాపురం, జూన్ 9(నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథ కాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నిం టిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామ న్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్య మవు తుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.

## చికెన్ నూడిల్స్ తిన్న వెంటనే దద్దులు, స్టమక్ పెయిన్

### చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌పై కమిషనర్ కు ఫిర్యాదు




**మేడ్చల్, జూన్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కే ఎల్ ఆర్ వెంచర్ లో ఉన్న చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి అంటూ రమణ అనే ఆర్టీసీ ఉద్యోగి మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈనెల 5 న చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నుండి చికెన్ నూడుల్స్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లినట్టు కమిషనర్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చికెన్ నూడుల్స్ తిన్న తన భార్య జయంతికి గంటలోపే ఒంటిపై దద్దులు, స్టమక్ పెయిన్, రావడంతో వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్య పరీక్షలు చేసిన అనంతరం కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత నాలుగు రోజుల నుండి ఆసుపత్రిలో ఉండి తన భార్య చికిత్స పొందుతుందని, ఇంకా కోలుకోలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చాయ్ అమృత్ వంటి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com